


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 23 జూన్ 2025 9 పేజీలు




# ప్రతి ఒక్కరి సహకారంతో

# ఉమ్మడి కరీంనగర్ జిల్లాను అగ్రగామిగా నిలపాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- జూలై నాటికి అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టుకోవాలి
- ఆయిల్ పామ్ పంట విస్తరణకు కట్టుదిట్టమైన చర్యలు
- రాబోయే మూడున్నర సంవత్సరాలలో శాచురేషన్ పద్దతిలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు
- ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలలో విద్య అందించాలి
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో సమీక్ష నిర్వహించిన మంత్రి తుమ్మల




**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రతి ఒక్కరి సహకారంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేయాలనీ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల (మిగతా 2లో)

# నోట్ బుక్కులు అమ్మబడును..!

- ప్రైవేటు విద్యాసంస్థల్లో ధర్జాగా విక్రయాలు
- పేరెంట్స్ ముక్కు పిండి వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యాలు
- మండిపడుతున్న విద్యార్థి సంఘాలు
- చోద్యం చూస్తున్న అధికారులు






**సూర్య జగిత్యాల ప్రతినిధి**

విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతోనే కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు పేరెంట్స్‌ను వివిధ రకాలుగా దోచుకోవడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో చాలా స్కూల్స్‌లో ఫీజులను అమాంతం పెంచేశాయి. విద్యా సంవత్సరం ప్రారంభమై పట్టుమని పది రోజులు గడవక (మిగతా 2లో)

## కాళేశ్వరంపై మోదీ చెప్పిందే

# బీజేపీ విధానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

- కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారిందని ప్రధానే మాట్లాడారు
- కేసీఆర్ కుటుంబానికి రేవంత్ రెడ్డి సర్కారే రక్షణ కవచం
- కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలన్నదే మా డిమాండ్
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

2లో



## చినుకు లేక

# పత్తి రైతు దిగాలు...

- వర్షాలు లేక వాడిపోతున్న పత్తి మొక్కలు
- ఎదిగే దశలో ప్రతికూల పరిస్థితులు
- దిగుబడి తగ్గుతుందని అన్నదాతల ఆందోళన
- వరుణ దేవుడా కరుణించవా..?

**సూర్య గంభీరావుపేట**

చినుకు లేక పత్తి రైతు దిగాలు చెందుతున్నాడు. తీవ్ర వర్షం బాగా పరిస్థితిల కారణంగా పంటల ఎదుగుదలపై ప్రభావం చూపుతో ందనిపత్తి సాగు చేస్తున్న అన్న దాతలు ఆందోళనకు గురవు తున్నారు. మండలంలోని గంబీ రావుపేట పొన్నాలపల్లి జిల్లాల పల్లి లక్ష్యంపూర్ తండా తదితర గ్రామాలలో అన్నదాతలు పత్తిని సాగు చేస్తున్నారు. 20 రోజులుగా చినుకు పడక (మిగతా 2లో)



# వేములవాడ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు



- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ (మిగతా 2లో)



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల




# సిరిసిల్ల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా...జిందం చక్రపాణి

**సూర్య సిరిసిల్ల టౌన్**




సిరిసిల్లలో జరిగిన అభివృద్ధిపై చర్చకు తామంతా సిద్ధమని,18 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు వివరించాలని భారత రాష్ట్ర సమితి పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి సవాలు విసిరారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుమల స్వరూప చేసిన వ్యాఖ్యలపై భారత రాష్ట్ర సమితి పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి ఘాటుగా స్పందించారు.వ్యక్తిగత దూషణలకు పోయి రాజకీయాలను కల్మషం చేస్తున్నారని ఆరోపించారు.10 సంవత్సరాల్లో సిరిసిల్ల పట్టణంలో జరిగిన అభివృద్ధిపై తాము చర్చకు సిద్ధమని 18 నెలల్లో మీరు చేసిన అభివృద్ధి ఏంటో వివరించడానికి మీరు సిద్ధమని ప్రశ్నించారు. చిల్లర రాజకీయాలు చేయడం మానుకొని ప్రజలకు సేవ చేసే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న మీరు సిరిసిల్లలో జరిగిన అభివృద్ధిపై తాము చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.కుటుంబ వ్యవహారాల్ని రాజకీయాల్లోకి లాగుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. ఇంకొక సారి చిల్లర రాజకీయాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి,పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యాన రవి,అన్నారం శ్రీనివాస్, మామిడాల కృష్ణ,దూస రాజేశం, మనోజ్, అంజాద్, చిలుక ప్రసాద్,గాజుల బాలయ్య,ఎండి సత్తార్, దార్ల సందీప్,జిందం దేవదాస్,వెంగళ శ్రీనివాస్, పోరండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నివారణలో ప్రతీ ఒక్కరు సహకరించాలి

**-వేములవాడ రూరల్ ఎస్ఐ అంజయ్య**

**సూర్య, వేములవాడ**



మాదక ద్రవ్యాలా దుర్వినియోగం అక్రమ రవాణా, అవగాహన వారోత్సవాలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజిపేట గ్రామంలో ఎస్ఐ అంజయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అంజయ్య మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలన గురించి ప్రతీ ఒక్కరు సహకరించాలి అని, గంజాయి వంటి మాదక దృవ్యాల ను సాగుచేసినట్లు గాని, రవాణా చేసినట్టు గాని, సేవిస్తున్నట్టు గాని, విక్రయిస్తున్నట్టు తెలిసిన చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత మత్తుకి బానిసలు మరి తమ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, గంజాయికి సంబందించిన సమాచారంని పోలీస్ వారికి అందిస్తే వారి సమాచారం గొప్యం గా ఉంచుతామని, మాదక ద్రవ్యాల నివారణలో ప్రతీ ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

## హరిత సేనలో మొక్కలు నాటిన గుంటి శంకర్

**సూర్య బోయినపల్లి..**



గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన వ్యవస్థాపకులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన హరిత సేనలో భాగంగా బోయినపల్లి మండల కేంద్రంలోని వారి ఇంటి ఆవరణలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మొక్కలు నాటిన మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా బోయిన పల్లి ముద్దు బిడ్డ మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ హరిత సేనలో పాల్గొని ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా నా జన్మదినం పురస్కరించుకొని మా ఇంటి ఆవరణలో సహచర పార్టీ నాయకులతో కలిసి మొక్కలు నాటడం జరిగిందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన అద్భుతమైన స్పందన వచ్చింది భావితరాల భవిష్యత్తు కోసం మనము కూడా మొక్కలు నాటి వాటిని పరిక్షించాలని కోరుతున్నాను అన్నారు.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, బోయినీ రాజు, హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**సూర్య బోయినపల్లి**



మండలం తడగొండ గ్రామ ఆటో యూనియ న్ అధ్యక్షులు కొండ శంకర య్య ఆదివారం కొడిమ్యాల గ్రామానికి చెందిన వెల్ది నర్సవ్వ ఇటీవల మృతిచెం దగా వారి కుటుంబ సభ్యుల కు 25 కిలోల బియ్యం అందజేశారు. ఇట్టి సందర్భంగా ప్రగాఢ సానుభూ తి తెలిపారు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా కమిటీ నియామకం

**సూర్య, వేములవాడ:**

హైదరాబాద్ లోని బషీర్ బాగ్ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలోసమాచారం హక్కు చట్టం సాధన కమిటీ స్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర కార్యవర్గ సమావేశం . ఈ యొక్క కార్యక్రమానికి 33 జిల్లాల నుంచి ఆర్టిఐ సాధన కమిటీ సభ్యులు విచ్చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సమాచారం హక్కు చట్టం జిల్లా కమిటీ నియామకము అయ్యారు. ప్రధాన కార్యదర్శిగా గోసుకుల చిన్న నాంపల్లి, కార్యదర్శిగా పులి మధుకర్ సహాయ కార్యదర్శిగా కంటే మల్లయ్య, గోనెల రాజులు నియమితులు అయ్యారు. వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమలుపై ప్రభుత్వానికి పారదర్శకత, అధికారులు జవాబుదారిగా ఉండాలని అన్నారు. సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ, అధికారికి లేదన్నారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చింతల రాఘవేంధర్ ముదిరాజ్, రాష్ట్ర కన్వీనర్ కిఫ్వాయాత్ అలీ, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ దిలీప్ రావ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపీనాథ్ కట్టెకోల, రాష్ట్ర కార్యదర్శి చింతల క్రిష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు వై కార్తీక్ రెడ్డి, బి లక్ష్మణ్, ఆర్ లక్ష్మణ్, వి గణేష్, వి శ్రవణ్ కుమార్, రామకృష్ణ, అశోక్,33 జిల్లాల సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఏ,ఐ,బి,యస్,యస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బానోత్ రమేష్ నాయక్

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని చింతలూరు గ్రామానికి చెందిన బానోత్ రమేష్ నాయక్ ను జగిత్యాల జిల్లా అల్ ఇండియా బంజారా సేవ సంఘం నూతన ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాన్ని జిల్లా శాఖ అధ్యక్షులు భుక్యా గోవింద్ నాయక్ అందజేశారు.స్థానిక శివాజీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో ఈ నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు భూక్యా గోవింద్ నాయక్ మాట్లాడుతూ బంజారా జాతి సమస్యల పై పోరాటం చేయాలని,జాతి బలోపేతానికి కృషి చేయాలని,ప్రజలకు ఆపద వచ్చినప్పుడు ముందు ఉండి పోరాటం చేయాలని,సేవ చేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన బానోత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ జాతి ప్రజల శ్రేయస్సుకు, ఐక్యతకు కృషి చేస్తానని,నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అజ్మీర శ్యామ్ నాయక్ కు ధన్యాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భూక్యా గోవింద్ నాయక్, ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్ నాయక్, పాల్త్యా ప్రభాకర్ నాయక్, మలోత్ నరేందర్ నాయక్,తిరుపతి నాయక్,గుగ్లావత్ చిరంజీవి నాయక్,భూక్యా రాకేష్ నాయక్,భూక్యా రమేష్ నాయక్,గుగ్లవాత్ రవి నాయక్,పాల్త్యా వెంకటేష్ నాయక్,మాలోత్ రాజేందర్ నాయక్, మలోత్ సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాన్ని కల్మషం చేయెుద్దు... జిందం కళా చక్రపాణి

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రశాంత వాతావరణంలో రాజకీయాలు చేయాలే తప్ప వ్యక్తిగత దూషణలకు పోయి రాజకీయాన్ని కల్మషం చేయవద్దని చదువుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుగుల స్వరూప తిరుపతి రెడ్డికి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ హితవు పలికారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్ప ర్సన్ జిందం కళాచక్రపాణి మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్ వేముల స్వరూప చదువుకున్న అజ్ఞానిలాగా మాట్లాడు తున్నా రని ఆరోపించారు. మనిషికి చదువు ముఖ్యం కాదని సంస్కారం ముఖ్యమని హితోపలికారు. వ్యక్తిగత కుటుంబాల్ని రాజకీయాల్లోకి లాగడం సిగ్గుచేటన్నారు.మేం కూడా లాగాలనుకుంటే నీ జీవిత చరిత్ర మొత్తం బయటకు లాగుతామని హెచ్చరి ంచారు.ఇంకొకసారి ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు.మూడవ వార్డు ప్రజలు విజ్ఞులని వారికి నా చరిత్ర మీ చరిత్ర తెలుసని అన్నారు. ఇకపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని మాటకు మాట జవాబు ఇచ్చి తీరుతామన్నారు. లాడ్జిలో దొరికిన దొంగలను మాట్లాడిన నీవు ఆ లాడ్జిలో నువ్వెందుకు ఉన్నావు అని ప్రశ్నిం చారు. ఇంకొకసారి ఇలాంటి ప్రచారాలు చేస్తే సహించేలేదని మాటకు మాట సమాధానం ఇచ్చి తీరుతామని హెచ్చరి ంచారు.ఈ విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కల్లూరి లత,పోచవేని సత్య,రాపల్లి అరుణ,సీమా బేగం, కుర్ర సావిత్రి,గాజుల జ్యోతి,మహమ్మద్ అస్మా, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా ప్రభుత్వం

**- దోమ్మాటి నర్సయ్య**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం రైతులకు అన్ని రకాలుగా అండగా ఉంటూ ఆదుకుంటుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య తెలిపారు. రైతు భరోసా ఇవ్వడం పట్ల ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేటలో ఆదివారం ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాట్లు వేసే సమయంలో రైతులకు భరోసా డబులు ఇవ్వడం పట్ల సంతోషంగా ఉన్నారన్నారు. పొలాలకు వేసే ఎరువులకు కొరత రాకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే సాహెబ్, నాయకులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, గంట బుచ్చగౌడ్, నారాయణరెడ్డి, రెండే శ్రీనివాస్, భూపాల్ రెడ్డి, బాపురెడ్డి, బాల్ రెడ్డి, ముక్క శంకర్, నర్సింలు సురేందర్ రైతులు పాల్గొన్నారు

## మర్లపేటలో పోచమ్మకు బోనం ఎత్తారు

**-డప్పు చప్పులతో శివ సత్తుల నాట్యంతో**

**సూర్య బోయినపల్లి..**



బోయినపల్లి మండలము మర్లపేట లో గ్రామ దేవత పోచమ్మకు ప్రజలు బోనమెత్తారు. ఆదివారం గ్రామంలో ప్రతీ ఇంటి నుంచి బోనం తయారుచేసుకొని డప్పు చప్పులతో శివసత్తుల నాట్యాలతో మహిళలు ఆలయానికి తరలి వెళ్లారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంట చల్లగా ఉండాలని గ్రామ దేవతను కోరుకున్నారు. గ్రామంలోని కుల సంఘాలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# దశాబ్దాల గిరిజనుల కల నెరవేరింది

**- జగన్నాథపూర్ వంతెన నిర్మాణానికి 17.50 కోట్ల నిధులు మంజూరు**

**- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు**

**సూర్య, రాయికల్**

దశాబ్దాల గిరిజనుల కల నెరవేరిం దనీ, జగన్నాథపూర్ వంతెన నిర్మా ణానికి 17.50 కోట్ల నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిం దనీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి అన్నారు.ఇట్టి నిధుల మంజూరు కోసం కృషి చేసిన సిఎం రేవంత్ రెడ్డి,మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ కు,మాజీ మంత్రి జీవన్ రెడ్డికి కృతజ్ఞ తలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాయికల్ మండలం లోని జగన్నా థపూర్, బోర్నపల్లి గ్రామాలను కలుపుతూ వంతెన నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సంబంధిత మంత్రికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి వినతి పత్రం అందించగా బ్రిడ్జ్, రహదారి నిర్మాణానికి 17.50 కోట్ల నిధులు మంజూరుకు జీ ఓ 207 ఉత్తర్వులు జారీ చేయడంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆదివారం రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేక శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భం గా మాట్లాడుతూ రాయి కల్ మండలంలోని నూరు శాతం గిరిజన ప్రాంతమైన జగన్నాథపూర్ గ్రామ ప్రజలు ఏళ్ల తరబడి వంతెన నిర్మాణం కోసం ఎదురుచూస్తు న్నారని, జగన్నాథ్ పూర్ బోర్నపల్లి వంతెన నిర్మాణానికి ఉత్తర్వులు జారీ చేయడంతో దశాబ్దాల గిరిజనుల కల నెరవేరిందని హర్షం వ్యక్తం చేశారు.వంతెన నిర్మాణంతో పాటు గిరిజన ఆవాస ప్రాంతాల వరకు బీటి రోడ్డు ఏర్పాటు చేయనున్నారు. గత టిఆర్ఎస్ ప్రభు త్వం 8 సంవత్సరాల క్రితం బ్రిడ్జ నిర్మి స్తానని హామీ ఇచ్చినప్పటికీ అమలుకు నోచు కోలేదు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అధి కారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు బ్రిడ్జ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుకు నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డితోపాటు,మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ కు మాజీ మంత్రి జీవన్ రెడ్డిలకు రాయికల్ మండల ప్రజలు,గిరిజనులు కృత జ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షాకీర్,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, యూత్ కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి,బత్తిని నాగరాజు,నాయకులు ఎద్దండి భూమారెడ్డి, కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య, బత్తిని భూమయ్య,వాసం దిలీప్,కోడిపెల్లి ఆంజనేయులు,పరాచ శంకర్, ఉప్పు లక్ష్మణ్, పెందూరు మారుతి,కొమ్ముల ఆదిరెడ్డి,కడకుంట్ల నరేష్,అశోక్,మోబిన్,మంద రమేష్,రాకేష్ నాయక్,తలారి రాజేష్,రాజారెడ్డి, బాపురపు రాజీవ్,జక్కుల సాగర్, శివ,రాజేష్, ఆనంద్, సంతోష్, భూమయ్య,రాజేందర్, రవీందర్, రమేష్,ప్రసాద్, సాయి,శ్రీనివాస్, జగన్నాథపూర్, బోర్నపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# అంబేద్కర్‌కు చదువు అనే ఆయుధంతో ప్రపంచ మేధావిగా గుర్తింపు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అంబేద్కర్ చదువు అనే ఆయుధంతో ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని తెలంగాణ శక్తి ఎడిటర్ అనంతుల కాంతారావు అన్నారు. ప్రబు ద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్, హైదరాబాద్ ఆధ్వర్యంలో డిక్కీ జిల్లా కన్వీనర్ నల్ల శ్యామ్ అధ్యక్షతన నిర్వహించే ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కేం ద్రంలోని తహసిల్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం మాట్లాడుతూ దేశానికి డా. బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కర ణలో వారి ఆలో చనలు, ఆశయా లను, ఆదర్శాల ద్వారా భవిష్యత్ తరాలు



స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవ టం, ఆయన జీవి తంలో చేసిన త్యాగాలు, రచనలపై సంక్షిప్త సందేశం ఇవ్వటం, వారి వారసత్వ గౌరవ వందనంగా ఒక్క నిమిషం మౌనం పాటించటం కార్యాచరణతో ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం నిర్వహించడం హర్షించదగ్గ విషయం అని కొనియాడారు. తనకు ఆ మహనీయున్ని స్మరించుకునే అవకాశం కల్పిం చిన డిక్కీ జిల్లా కన్వీనర్ నల్ల శ్యామ్‌కు ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల నారాయణ, జగిత్యాల జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు చిత్తరి ప్రభాకర్, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం ఉపాధ్యక్షులు నకుమాళ్ళ నారాయణ, ఏఈ అశోక్ రాజ్, తుమ్ వెంకటేష్, జవ్వాజి శంకర్ కంటే అంజయ్య, పల్లె రమేష్, గిద్దె శంకరయ్య, తోట జగన్, సంక మహేష్, కమలాకర్, గంగా ధర్, దాసరి లచ్చ య్య, బోట్ల రత్నయ్య, తక్కళ్ల దేవయ్య, బక్కురు భోజష్, ప్రదీప్ అంబేద్కర్ సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

# తమను తాము పోషించుకోలేని పరిస్థితుల్లో పోషణ ఇలా పొందొచ్చు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తమను తాము పోషించుకోలేని పరిస్థితులు ఉండి పోషించాల్సిన వ్యక్తులు నిర్లక్ష్యం వహించినప్పుడు భార్య తమ భర్త నుంచి,తల్లిదండ్రులు తమ సంతానం నుంచి, పిల్లలు వారి తండ్రి దగ్గర నుంచి భారతీయ నాగరిక సురక్షా సంహిత 2023 సెక్షన్ 144 ప్రకారం పోషణ (మనోవర్తి) పొందవచ్చునని సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్య క్షుడు, న్యాయవాది హరి ఆశోక్ కుమార్ ఆది వారం ఒక ప్రకటనలో తెలిపారు.భర్త ఉండగా మరొకరితో వివాహేతర సంబంధం పెట్టుకున్న భార్య, కారణం లేకుండా భర్తతో జీవించకుంటే, ఇష్టపూర్వకంగా విడాకులు తీసుకు న్నవారు అనర్హులు అన్నారు.

**- దరఖాస్తు చేసుకోవ డం ఇలా..**



సెక్షన్ 144 బీఎన్ఎస్ఎస్ ప్రకారం ఫ్యామిలీ కోర్టులో కానీ సంబంధించిన మేజిస్ట్రేట్ కోర్టులో కానీ న్యాయవాది సహాయం తో పిటిషన్ దాఖలు చేసుకోవాలి. ఫిర్యాదు పరిశీలించిన న్యాయస్థానం అవసరమున్నవారికి తగిన పోషణ నిర్ణయించి నెలనెలా మనోవర్తి ఇవ్వాల్సిందిగా తీర్పు ఇవ్వొ చ్చు. తీర్పు అమలు చేయనివారికి జైలు శిక్ష విధించవచ్చు. పోషించా ల్సినవారు నిర్లక్ష్యం వహించినా,పోషణకు తిరస్క రించినా వారు అనాథలుగా మారకూడదనే ఉద్దేశ్యంతో బీఎన్ఎస ఎస్‌లో ఈ సెక్షన్ తీసుకు రావడం జరిగిందని, ఆర్థికావసరాల కోసం పోషణ కోరడం మహిళ లు, పిల్లలు, తల్లిదండ్రులకు ఉన్న చట్టపరమైన హక్కు అని హరి ఆశోక్ కుమార్ సమాచారార్థం వివరించారు.

# రైతు మిత్రను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, ధర్మపురి, మెట్పల్లి సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే రైతు మిత్ర కార్య క్రమాన్ని రైతులు సద్విని యోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు తమ పంటలో సందేహాలను నివృత్తి చేసుకోవడానికి దోహ దపడుతుందని వివరిం చారు. కావున జిల్లాలోని రైతలు తమకు దగ్గరలోని ఏడిఏ కార్యాలయాల్లో సంప్రదించి పంటల సాగులో తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు.

# రజక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆది వారం రజక సంఘం నూతన కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా గుండా రపు రవీందర్, ఉపాధ్యక్షుడి గా మరిపెల్లి రమేష్, ప్రధాన కార్యదర్శిగా సట్ట శ్రీనివాస్, కోశాధికారిగా మతులపురం మహేష్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన పదవులు చేపట్టిన వారికి సంఘ సభ్యులు, నాయకులు పుష్పగు చ్చాలతో అభినందనలు తెలిపారు. సంఘ అభివృద్ధి, సామాజిక సంక్షేమం దిశగా కలిసికట్టుగా పని చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘ నాయకులు, సీనియర్ సభ్యులు, యువ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్పపెల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం

**సూర్య సారంగపూర్**



సారంగాపూర్ మండలంలోని అర్పపల్లి గ్రామంలో ఆదివారం జగిత్యాల పట్టణానికి చెందిన వాణి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ భూక్య గోపాల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.డాక్టర్ ప్రణయ రెడ్డి,జనరల్ మెడిసిన్, డాక్టర్ స్వాతి గైనకాలజిస్ట్ ఆధ్వర్యంలో సుమారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.అవసరం ఉన్న వారికి మందులు అందించారు.కొందరిని మెరుగైన చికిత్సకు ఆసుపత్రిలో చూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వాణి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడుగా శ్రీనివాస్ రెడ్డి

**సూర్య - కథలాపూర్**



లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడుగా భూషణ్ రావు పేట గ్రామానికి చెందిన గడ్డం శ్రీనివాస్ రెడ్డిని ఆదివారం ఎన్నుకున్నట్లు సెకండ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గుంటుక చంద్ర ప్రకాష్ తెలిపారు. మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టెన్త్ ఇన్స్టలేషన్ కార్యక్రమంలో నూతన కార్యవర్గంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా జవిడి ప్రతప రెడ్డి, కోశాధికారిగా పిడుగు ప్రసాద్ రెడ్డిలతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా పిడిజి రివిజినల్ అడ్వైజర్ లయన్ ఆనంతుల శివ ప్రసాద్,రివిజన్ ఛైర్ పర్సన్ గంద్ర అజె యేంద్ర రావు, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు పిడుగు సంజీవ రెడ్డి, కొమ్ము ల కిషన్ రెడ్డి, సతీష్ గౌడ్, రిక్కల సంజీవ రెడ్డి, ఎల్లాల ప్రతాప రెడ్డి,నాగం భూమయ్య, సంతోష్ రెడ్డి, పూంద్ర జనార్దన్ రెడ్డి, ముస్కు శ్రీనివాస్ రెడ్డి, ఆడేపు మధు, అల్లాడి ప్రవీణ్, ఉష కిరణ్ తదితరులు ఉన్నారు.

### ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశంలో

## పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య మంథని**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదివారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో నిర్వహించిన సమీక్షలో పెద్దపెల్లి జిల్లా నుంచి మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్ కోయ శ్రీ హర్ష,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి హాజరయ్యారు.ఈసమీక్షలో వర్షాభావ పరిస్థితులు, క్రాప్ బుకింగ్, సాగు వివరాలు, విత్తనాలు, ఎరువుల లభ్యత, రైతు భరోసా, ఆయిల్ పామ్ సాగు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, గ్రౌండింగ్ జరిగిన ఇండ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, బడి బాట, మధ్యాహ్న భోజనం, తదితర అంశాల గురించి సుదీర్ఘంగా చర్చించారు. పెద్దపల్లి జిల్లా నుంచి విద్యాశాఖ అధికారి డి మాధవి, వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాబోయే 3.5 సంవత్సరాల వ్యవధిలో సాచురేషన్ పద్ధతి లో నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని అన్నారు. ఎమ్మెల్యేల దృష్టిలో ఉన్న నిరుపేదల జాబితాను కలెక్టర్ లకు అందిస్తే ఇందిరమ్మ కమిటీ ద్వారా స్క్రూటినీ చేయించి,



అర్హులైన నిరు పేదలైతే పార్టీలకతీతంగా తప్పనిసరిగా మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. పెద్దపెల్లి జిల్లాలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణ పనులకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కార్యాచరణ చేపట్టిందని, అవసరమైన డిజైన్, డిపిఆర్ రూపకల్పన పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరికంటే రెండింతల ఆదాయం వచ్చే పంటలను రైతులకు సూచించాలని, రైతులను ఒప్పిస్తూ కూరగాయల పంట విస్తరణ చేయాలని అన్నారు. కల్తీ విత్తనాలు అమ్మే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి హెచ్చరించారు. విద్యా, వైద్యం, వ్యవసాయం పై ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలను కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెంచేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు, విద్యాశాఖ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులకు అవసరమైన బోధన శిక్షణ కూడా అందించడం జరుగుతుందని అన్నారు. బడి బాట కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు, మౌలిక సదుపాయాల కల్పన పట్ల స్థానిక ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లాలో రివ్యూ నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. కరీంనగర్లో ఉన్న జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలను కలెక్టర్ సందర్శించి అక్కడ పరిస్థితులపై నివేదిక అందించాలని మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు పకడ్బందీ చర్యలు జిల్లాలో చేపట్టామని అన్నారు.జిల్లాలో ఉన్న 500 పాఠశాలల్లో మౌలిక వస్తువుల కల్పన పనులు పూర్తి చేశామని, రాబోయే విద్యా సంవత్సరంలో నాణ్యతతో కూడిన విద్య ప్రతి విద్యార్థికి అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఉపాధ్యాయుల బోధన పద్ధతుల పై సైతం ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి డి. మాధవి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అడ్రియాల 4వ ప్యానెల్ ఉత్పత్తి పై దృష్టి సారించండి

**- లాంగ్ వాల్ సాల్వేజింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి**

**- నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలి - డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్. వి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

దేశంలోని అతిపెద్ద గనిగా పేరొందిన అడ్రియాల గనిలో ఒకటవ సీమ్లోని 4వ ప్యానెల్లో బొగ్గు ఉత్పత్తిపై యాజమాన్యం దృష్టి సారించామని సింగరేణి ఆపరేషన్స్ డైరెక్టర్ ఎల్.వి. సూర్యనా రాయణ అన్నారు. అత్యాధునిక హై కెపాసిటీ కలిగిన లాంగ్ వాల్ యంత్రాలతో బొగ్గును తొలిచి, ఉత్పత్తి సాధిస్తారు. ఇప్పటివరకు ఒకటో సీమ్లో 3వ ప్యానల్లో 10 మిలియన్ టన్నుల బొగ్గును తీశామన్నారు. ఆదివారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని డైరెక్టర్ ఎల్.వి.సూర్యనారా యణ సందర్శించారు. 3వ ప్యానెల్ను 23/7/2021న ప్రారంభించి, ఫిబ్రవరి 2025 లో మూసివేశామని, సుమారు 3.40 మిలియన్ టన్నుల బొగ్గు తీయడం జరిగిందన్నారు. ఇక 4వ ప్యానల్ లో బొగ్గు తీయాలంటే ముందుగా 3వ ప్యానల్ లో ఉన్న 145 హైడ్రాలిక్ చాక్ సపోర్ట్ లను ( ఒక్కొక్క చాక్ 1150 టన్నుల బరువును ఆపుతుంది) తరలించాల్సి ఉంటుం దన్నారు. 3 వ ప్యానల్లో



5.5 మీటర్ల పొడుగు, 3.5 మీటర్ల ఎత్తులో, ఒక్క మీటర్ మందంతో గోడ నిర్మించారన్నారు. 3వ ప్యానల్ గోడలను జూన్ 15వ తేదీ వరకు కూల్చివేస్తారని, ఇందు లో ఉన్న హైడ్రాలిక్ సపోర్ట్ లను తరలించే కార్యక్రమం ప్రారంభిచామన్నారు. ఇక భారీ యంత్రం షేరర్ను ఆర్జీ-2 వర్క్ షాప్లో ఏ.ఎఫ్.సి, బి.ఎస్.ఎల్, పవర్ ప్యాక్ పంపులు, ఎలక్ట్రికల్ ట్రాన్స్మిషన్ స్విచ్ లు, లోడ్ సెంటర్ యంత్రాలను 10 ఏ ఆవరణలో మరమ్మతులను జేమ్ కో కంపెనీ నిర్వహిస్తుందన్నారు. సుమారు 9 వేల టన్నుల కెపాసిటీ కలిగిన యంత్రాలన్నిం టిని నాలుగు నెలలో 4వ ప్యానెల్కు తరలిస్తారని ఆయన తెలిపారు. 4వ పానల్ లో 10 మీటర్ల ఎత్తులో బండరాయి రావడంతో బొగ్గు నిల్వలు తగ్గిపోయాయని, 1183 మీటర్ల పొడుగు ఐ 3.5 మీటర్ల ఎత్తు ఐ 250 మీటర్ల అడ్డం (ఫేస్) తో ప్యానల్ ఉండగా, ఇందులో 1.70 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నా యని తెలిపారు. రెండు సంవత్సరాల కాలంలో బొగ్గు తీస్తామని ఆయన తెలిపారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించడానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్వోటు జిఎం బండి సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ కోడెం.జనార్ధన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురాం, సర్వే అధికారి నారాయణ, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, జెమ్ కో అధికారి నరసిం హారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రామగిరి ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలో నూతనంగా సబ్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు తీసుకున్న తాడవేన శ్రీనివాస్ని మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరెల్లి కొమురయ్య గౌడ్, తోట చంద్రయ్య, గంట వెంకటరమణారెడ్డి, కాటం సత్యం, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఏఐఎఫ్బి 86వ ఆవిర్భావ వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఆల్ అండియా పార్వర్డ్ బ్లాక్ 86వ ఆవిర్భావ వేడుకలు పెద్దపల్లిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఏఐఎఫ్బి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి బొంకూరి సురేందర్ సన్నీ మాట్లాడుతూ కులమత రహిత సమాజ నిర్మాణం, అంతరాలు లేని దృఢమైన నూతన భారతావని నిర్మాణమే లక్ష్యంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆలోచనలో పార్టీ ఆవిర్భవించందని అన్నారు. నిత్యం దేశంలోని అన్నివర్గాల ప్రజల హక్కుల కోసం పోరాటాలను నిర్మిస్తూ పోరాడుతున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి నాయకత్వంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలలో అభ్యర్థులను పోటీలో నిలుపుతుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు పులిపాక అనూష, కళ్లేపల్లి రవి, కందుల మౌనిక ప్రశాంత్, బొంకూరి నవీన్, సింగారపు భవాని, పల్లె రాజేందర్, భూమయ్య, వినయ్, శ్యాం, జోగు అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య, మంథని రూరల్**

మంథని మండలంలోని ఖాన్సాయి పేట గ్రామంలో మాజీ సర్పంచ్ మంతెన లింగయ్య ఇటీవల ప్రమాదంలో గాయపడగా వారిని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ ఆదివారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని దైర్యం చెప్పాడు. అనంతరం కుడుదుల సత్యనారాయణ తల్లి రాధమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఏ గోలపు శంకర్ గౌడ్,తగరం శంకర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బాలో ఇంటర్ కంప్యూటర్ సైన్స్లో 30 సీట్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని పన్నూరు గ్రామం లోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఇంటర్మీడియట్ సీట్లు ఖాళీగా ఉన్నా యని స్పెషల్ ఆఫీసర్ మంజుల తెలిపారు. కంప్యూటర్ సైన్స్లో 40 సీట్లు మంజూరు కాగా, 10 సీట్లు నిండాయని, మిగిలిన సీట్లకు స్థానిక విద్యార్థినీ లు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. ఎంపీసీ గ్రూప్లో 40 సీట్లు అడ్మిషన్లు నిండిపోయాయని ఆమె తెలిపారు.

## సాంఘిక సంక్షేమ శాఖ వసతి సీట్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ ఎస్సీ వసతి గృహంలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వసతి గృహ సంక్షేమ అధికారి సత్యనారాయణ తెలిపారు. అడ్మిషన్ కొరకు ఫోటో, ఆధార్ కార్డ్, ఆదాయం, కుల ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వసతి గృహంలో ఎస్సీ 65, బీసీ రెండు, ఎస్టి నాలుగు, మైనార్టీ నాలుగు చొప్పున సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు.వసతి గృహంలోని విద్యార్థులకు మెనూ ప్రకారం సన్న బియ్యంతో భోజనం బడుతుందని, వారానికి రెండు సార్లు చికెన్, 8-11 సంవత్సరాల విద్యార్థులకు కాస్మోటిక్ చార్జెస్ ప్రతినెల రూ.150, 11 సంవత్సరాలు పై బడిన విద్యార్థులకు రూ.200 ప్రతినెల అందించబడుతుందన్నారు. విద్యార్థులకు కార్పెట్, బెడ్ షీట్, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్, రగ్గులు, స్వెట్టర్స్, మంకీ క్యాప్ మరియు స్కూల్ డ్రెస్, స్పోర్ట్స్ షూస్, స్కూల్ షూస్ లు ప్రతి సంవత్సరం ప్రభుత్వం నుండి ఉచితంగా పంపిణీ చేయబడుతుందని తెలిపారు. అడ్మిషన్ల కోసం 9390303862, 94914 81308 ఈ నంబర్లలో సంప్రదించాలని వసతి గృహ సంక్షేమ అధికారి సత్యనారాయణ తెలిపారు.

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

## - 25న జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆపరేషన్ కగార్ పేరిట కొనసాగుతున్న నరమేధాన్ని వెంటనే నిలిపివేయాలని, మోదీ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మంథని డివిజన్ కార్యదర్శి బి.అశోక్ డిమాండ్ చేశారు. సి.పి.ఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ లో ఈ నెల 25న జరిగే రాష్ట్ర సదస్సు ను విజయవంతం చేయాలని 8వ కాలనీలో రాష్ట్ర సదస్సు వాల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మంథని డివిజన్ కార్యదర్శి బి అశోక్ పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట కొనసాగుతున్న నరమేధాన్ని ఆపాలని, ఆదివాసులకు అండగా ఉన్న మావోయిస్టు నాయకులను అత్యంత దారుణంగా హత్యలు



చేయడం బాధాకరమన్నారు. అడవుల్లో ఉన్న ఖనిజ సంపదను కూడా పెట్టుబడిదారులకు అప్పగించడానికి 2026 కల్లా దేశంలో మావోయిస్టులను ఏరివేత కార్యక్రమాన్ని చేపట్టిందని, ప్రభుత్వం, పోలీస్, మిలటరీ బలగాలను ఛత్తీస్ గడ్ కర్రెగుట్ట అడవుల లో కూంబింగ్ చేస్తూ అడవుల్లో ఖనిజ సంపాదనకు అండగా ఉన్న మావోయిస్టు నాయకులను, ఆదివాసీలను దొరికిన వారిని దొరికినట్టుగా పిట్టలను కాల్చినట్టుగా కాల్చి చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని,కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టు పార్టీ తో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న నరవేదాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న వరంగల్ జిల్లా కేంద్రంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు జరుగుతుందని, ఈ సదస్సులో అధిక సంఖ్యలో ప్రజలు ప్రజాస్వామ్యవాదులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు కే.రాజేశ్వరి, ఆర్.మదనమ్మ, ఈ.లింగయ్య, అక్కపాక రాయమల్లు, లక్ష్మణ్ ,పెద్దలు, గుడిసెల కొమరమ్మ, పెద్ద లక్ష్మి ,రజిత, రాణి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వారి స్థాయిని దిగజారి మాట్లాడుతున్నారు.

## - కాంగ్రెస్ ప్రభుత్వం లోనే సంక్షేమ అభివృద్ధి

**సూర్య, ఎండపల్లి**

ధర్మపురి ప్రజలు సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ నాయకత్వంలో ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తూ సమస్యలను స్వేచ్ఛగా అడిగే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఉందని అన్నారు దినేష్ అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ను ప్రజలు కలవాలి అంటే ముందుగా వారి అనుచరులను కలవాలి, లేదంటే కలిసే పరిస్థితి ప్రజలకు లేకపోయేది అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. , కాంగ్రెస్ నాయకులను ప్రజా సమస్యలపై పోరాటం చేసి ప్రశ్నిస్తే ముందస్తు అక్రమ అరెస్టులు చేసిన మీ టిఆర్ఎస్ ప్రభుత్వం మీరు మాట్లాడే నైతిక హక్కు లేదని శైలేందర్ రెడ్డి అన్నారు. గొల్లపల్లి మండలంలో ఎలాంటి



అభివృద్ధి చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక కోట్ల రూపాయల అభివృద్ధి చేస్తుందని నిశాంత్ రెడ్డి అన్నారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని వారు మాట్లాడారు. ఉమ్మడి వెల్గటూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరామ్మ ఇల్లు, గృహజ్యోతి , మహిళలకు,ఉచిత బస్సు ప్రయాణం, ఇలా సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు ప్రతి గ్రామంలో ప్రతి పేదవాడికి అందేలా చేస్తుంది ఈ ప్రభుత్వం ఈ పథకాలాన్ని చూసి పూర్వలేకనే కొప్పుల ఈశ్వర్ నోటి కి వచ్చినట్లు మాట్లాడడం సరికాదని ఒకప్పుడు ఆయన మాజీ మంత్రి అని ఆయన స్థాయిని దిగజారి మాట్లాడుతున్నారని శైలేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి కాంగ్రెస్ అధ్యక్షుడు, దినేష్, అలాగే ముస్కు నిశాంత్ రెడ్డి, బుర్ర రాములు, తిరుపతి రెడ్డి,నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు, ధర్మపురి మార్కెట్ చైర్మన్ , చిలుముల, లక్ష్మణ్, వెలుగటూర్ మార్కెట్ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్, సోమిశెట్టి రమేష్ ,రంగు తిరుపతి, ఎమ్మార్పీఎస్ నాయకుడు సతీష్, వర్కపురం రవి తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ అసోసియేషన్ సభ్యుల విహారయాత్ర

**సూర్య మంథని**

మంథని జూనియర్ కళాశాల గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు విహారయాత్ర ఆదివారం వైభవంగా జరుపు కున్నారు. స్థానిక గ్రౌండ్ నుంచి ప్రత్యేక వాహనంలో సభ్యులు విహారయాత్రకు తరలి వెళ్లారు. తొలుత కమాన్‌పూర్ ఆదివరహ స్వామిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దపల్లి సమీపంలోని



ధర్మాబాద్ లోని పురాతన ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం దేవుని పల్లెలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత ఫారెస్ట్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిం చారు. డిజె సౌండ్స్‌తో ఆడి పాడి ఎంజాయ్ చేశారు. సామూహిక భోజనాలు చేశారు. ఆత్మీయ సమ్మేళన నిర్వహణపై అభిప్రాయాలు తెలియజేశారు. వాకర్స్ అసోసియేషన్ మరింత బలోపేతంచేసి భవిష్యత్తులో ఇలాంటి ఉత్తేజా నిచ్చే సామూహిక కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు , ప్రధాన కార్యదర్శి, గౌరవ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు రూ.10 లక్షల వడ్డీలేని రుణం ఇవ్వాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ ఉద్యమకారులకు రూ.10 లక్షల వడ్డీలేని రుణంను రాష్ట్ర ప్రభుత్వం అందచేయాలని తెలంగాణ ఉద్యమకారులు కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని ప్రెస్ క్లబ్ నందు సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టో పెట్టిన హామీలను వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న 250 గజాల ఇంటి స్థలం, అలాగే జార?ండ్ రాష్ట్రంలో వస్తున్నట్లు పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని, పేదలకు ఐదు లక్షలు వడ్డీ లేని రుణం ఇస్తున్నట్టుగా తెలంగాణ ఉద్యమకారులకు 10 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ముదిరాజ్, పెద్దపల్లి జిల్లా ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్, కమాన్పూర్ మండల అధ్యక్షుడు దాసరి రామస్వామి, తెలంగాణ ఉద్యమకారులు చందుపట్ల ప్రతాపరెడ్డి, బొంకూరి పోచం, నాగుల కృష్ణ, తదితరులు పాల్గోన్నారు.



# ఓపెన్ కాస్ట్ లలో వర్షాకాలంలో రక్షణ చర్యలపై దృష్టి సారించాలి

## - డైరెక్టర్ (పీ.పీ) కొప్పుల

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఓపెన్ కాస్ట్ లలో వర్షాకాలంలో రక్షణ చర్యలపై దృష్టి సారించాలని సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్ %ౘ% ప్లానింగ్) కొప్పుల.వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం



ఇల్లందు ఏరియా లోని కోయగూడెం ఓ.సీపీ లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి, బ్లాస్టింగ్, లోడింగ్ పనుల గురించి జీఎం వి.కృష్ణయ్యను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలను గురించి అధికారులకు తగు సూచనలు ఆయన ఇచ్చారు. బొగ్గు ఉత్పత్తి, రవాణా, రోజు వారి లక్ష్యాలను అధికమించి రవాణాకు ఎటువంటి ఆటంకం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే బొగ్గు నాణ్యత సామర్థ్యం పెంచే జీ–13 బొగ్గు ఉత్పత్తి అయ్యే విధంగా చూడాలని, అలాగే ఉపరితల గనుల్లో ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి తీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోయగూడెం పీ.ఓ గోవింద రావు, మేనేజర్ శ్రీనివాస్, క్వాలిటీ మేనేజర్ రాందాస్, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, ఇంచార్జ్ అధికార ప్రతినిధి బి.శ్యామ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# ఫారెస్ట్ అధికారుల పర్యవేక్షణలో మూడు రీజియన్ లు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో ఫారెస్ట్ పనుల పర్యవేక్షణకు ముగ్గురు అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించారు. సింగరేణి సీఅండ్ఎండీ నేనావత్ బలరాం ఆధ్వర్యంలో డైరెక్టర్ (పీ.పీ) కొప్పుల వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఇంచార్జ్ జీఎం సైదులు ఆధ్వర్యంలో పనులు జరుగుతాయి. 11 డివిజన్ లో 11 నర్సరీలు ఉండగా, ఈ వర్షాకాలంలో 45 లక్షల మొక్కలు నాటడం తో పాటు పార్కుల నిర్వహణ ఉంటుంది.. ఈ క్రమంలో రీజియన్ వారీగా ఒక అధికారికి అదనపు బాధ్యతలు అప్పగించారు. రామగుండం రీజియన్ లో ఆర్జీ%–%1 డీజీఎం భానోత్ కర్ణ నాయక్ కు అర్జీ %–%1,2,3, అడ్రియాల, భూపాలపల్లి, శ్రీరాంపూర్ ఏరియా డీజీఎం ఏ.బి.హరి నారాయణ కు, బెల్లంపల్లి, శ్రీరాంపూర్, మందమర్రి ,కొత్తగూడెం, కార్పొరేట్ లో ఫారెస్ట్ జిఎం సైదులు కు కొత్తగూడెం, ఎల్లందు, మణుగూరు డివిజన్ లో ఫారెస్ట్ పనులు పర్యవేక్షించాల్సి ఉంటుంది.

# సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10564/- ఆర్థిక సహాయం

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్పూర్ మండల కేంద్రం లోని హనుమాన్ నగర్ కి చెందిన నగునూరి అనిల్ కి మెదడులో రక్తం గడ్డకట్టడం తో వైద్యం కోసం హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చేరారు. సుందరం ఫౌండేషన్ ఫౌండర్, కమాన్పూర్ మండల మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి తన ఫౌండేషన్ సభ్యుల కోరిక మేరకు శనివారం నిమ్స్ హాస్పిటల్ కి వెళ్లి బాధితున్ని పరామర్శించి తన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారికి తన సుందరం ఫౌండేషన్ తరపున రూ.10564/- ఆర్థిక



సహాయం అందించారు. ముందు ముందు తన వంతు సహాయం చేస్తానని భరోసా ఇచ్చారు. కమాన్పూర్ గ్రామ ప్రజలు అనిల్ వైద్యానికి దయచేసి తమకు వీలైనంత సహాయం అందించి వారి కుటుంబ సభ్యులకు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# రాష్ట్ర మంత్రి వర్గంలో యాదవులకు చోటు లేదా?

## - స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు అమలు చేయాలి
## - బిసి జనసభ రాష్ట్ర అధ్యక్షులు రాజారామ్ యాదవ్

**సూర్య, హుజురాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వంలో యాదవ కులస్తులకు స్థానం లేదా? మంత్రులుగా యాదవులకు ఎందుకు స్థానం కల్పించడం లేదని బిసి జనసభ రాష్ట్ర అధ్యక్షులు, యాదవ నాయకులు రాజారాం యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప గార్డెన్ లో యాదవ సంఘం నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈనెల 30న జరిగే యాదవుల ఆత్మ గౌరవ సభ పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ప్రతి మంత్రివర్గంలో యాదవులకు అన్ని ప్రభుత్వాలు చోటు కల్పించాయని కానీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటి వరకు యాదవులకు సముచిత స్థానం కల్పించకపోవడం, మంత్రి వర్గంలో చోటు లభించకపోవడం యాదవులకు అవమానకరమని అన్నారు. మంత్రివర్గంలో చోటు కల్పించలేని కాంగ్రెస్ నాయకులు కనీసం రాజకీయ పదవుల్లో కూడా సముచిత స్థానం ఇవ్వ లేదని అన్నారు. యాదవుల శక్తి ప్రభుత్వానికి తెలియడం లేదా అని అసెంబ్లీ ఎన్నికల్లో యాదవులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిన విషయం ఆ పార్టీ నాయకులే చెప్పారని, ఇప్పుడు మంత్రివర్గంలో ఎందుకు స్థానం కల్పించడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ యాదవులకు సముచిత స్థానం కల్పించడం లేదని అన్నారు. యాదవుల ప్రయోజనం కోసం రెండవ దశ గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టాలని అన్నారు. యాదవుల జన దామాషా ప్రకారం నామినేటెడ్ పోస్టులను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. యాదవ కార్పొరేషన్ కు పదివేల కోట్ల రూపాయలు కేటాయించాలని, దాని ద్వారా యాదవుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. స్థానిక సంస్థలు విద్యా, ఉద్యోగ రంగాల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు.

**- 30న యాదవుల ఆత్మ గౌరవ సభ**

యాదవుల హక్కుల సాధన కోసం ఈనెల 30వ తేది సోమవారం హైదరాబాద్ లో యాదవ ఆత్మగౌరవ సభను ఏర్పాటు చేసినట్లు రాజారామ్ యాదవ్ తెలిపారు. రాష్ట్రంలో ఉన్న యాదవ సోదరులంతా ఈ సమావేశానికి హాజరై యాదవులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రపంచానికి చెప్పాలని అన్నారు. యాదవులు ఐక్యంగా పోరాటం చేస్తే ఎలా ఉంటుందో ఈ సభ నిరూపిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు కన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, గొర్ల ఐలేష్ యాదవ్, బద్దుల రాజ్ కుమార్ యాదవ్, భాషబోయిన సమ్మయ్య, మారబోయిన వేణు మాధవ్, కేశబోయిన అశోక్, చేపూరి ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ మక్కపల్లి కుమారస్వామి, వేణు మాధవ్, డిష్ రమేష్, మేకల కృష్ణ కుమార్, సమ్మయ్య, సదానందం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కృషి

## - వొడితల ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ఏళ్ళుగా ఎదురుచూస్తున్న ప్రజల సమస్యలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా పరిష్కారం చూపిస్తున్నామని, భవిష్యత్‌లో మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. ఆదివారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని దమ్మక్కపేటలో 20లక్షలతో చేపట్టిన పైప్ లైన్ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అనేక పనులను ఒక్కొక్కటిగా ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్తున్నట్లుగా, నియోజకవర్గంలో యువకులకు నైపుణ్య శిక్షణ ఇప్పించేందుకుగాను హుజురాబాద్‌లో ఏటిసి సెంటర్‌ను ఏర్పాటు చేయడం ఇందులో భాగమన్నారు.

**- కౌశిక్ రెడ్డివి స్థాయిని మించిన మాటలు....**

హుజురాబాద్ ఎమ్మెల్యేగా పాడి కౌశిక్ రెడ్డి గెలిచిన తర్వాత కేసిఆర్ కుటుంబానికి దగ్గరయ్యాడని, కానీ నియోజకవర్గ ప్రజలకు దూరమయ్యాడని స్థాయిని మించిన మాటలు మాట్లాడితే కౌశిక్ రెడ్డిని గ్రామాల్లో తిరగనియ్యమని ప్రణవ్ బాబు అన్నారు. కౌశిక్ రెడ్డి రాజకీయ జోకర్లా మారాడని, డబ్బుల కోసం వ్యాపారస్తులను బెదిరించే వారిని ఎమ్మెల్యే అనాలా..? వీధి రౌడీ అనాలా..? అని ఆయన అన్నారు. ఒక గ్రానైట్ వ్యాపారిని బెదిరించి 50 లక్షల రూపాయలు ఇస్తావా.... చస్తావా.... అని బెదిరిస్తే వ్యాపారి భార్య సుబేదారి పోలీస్ స్టేషన్ లో కేసు పెడితే పోలీసులు కేసు నమోదు చేశారని, ఏదో ఉద్యమం చేసి రిలీజ్ అయిన వ్యక్తిలాగా సోషల్ మీడియాలో కౌశిక్ రెడ్డి బిల్డప్ ఇవ్వడం చూస్తే ప్రజలు నవ్వుకుంటున్నారని, ఎలాంటి తప్పు చేయకపోతే ముందస్తు బెయిల్ కు ఎందుకు వెళ్లాడని ఆయన అన్నారు. మహిళ ఫిర్యాదు చేస్తే ఆ కేసు మీకు ఫాల్స్ కేసులాగా కనపడుతుందా అని కేటీఆర్, హరీష్ రావులను ఆయన ప్రశ్నించారు. ఇదే కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు 25 లక్షలు ఇచ్చాను అని వ్యాపారి చెప్పింది నిజం కాదా అని, నియోజకవర్గంలో అనేక మందిని ఇబ్బందులకు గురి చేసింది కౌశిక్ రెడ్డేనే అని, స్వయంగా బాధితులే ప్రెస్ మీట్ పెట్టి చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల తిరుపతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యగ్నేష్

**సూర్య, గంగాధర**

గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రామానికి చెందిన ఓ మృతుని కుటుంబానికి చేయూత ఇచ్చి ఆదుకున్న సంఘటన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చిప్ప లచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఇంటికి పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ చొప్పదండి నియోజకవర్గం అధ్యక్షుడు వొద్నాల యగ్నేష్ ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. తక్షణ సహాయంగా రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుమారుడు చిప్ప హర్షవర్ధన్ ప్రస్తుతం 10వ తరగతి చదువుతుండగా ఇంటర్మీడియట్ లో మండలానికి చెందిన కళాశాలలో స్వంత ఖర్చులతో చదివిస్తానని హామీ ఇచ్చాడు. తమ కుటుంబ భవిష్యత్తుకు భరోసా కల్పించిన యగ్నేష్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు దోమకొండ మహేష్, నాయకులు ముద్దం నగేష్, కర్ర కార్తీక్ రెడ్డి, చిప్ప శ్రీనివాస్, మ్యాక వినోద్, ఎండీ బాబుమియా, దూస మల్లేశం, చిప్ప రాకేష్, చిప్ప శ్రీనివాస్ ల్, యూత్ కాంగ్రెస్ సభ్యులు మల్యాల అజయ్ వేములవాడ సాయి, బైరి పవన్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## కార్యదర్శిని పరామర్శించిన నాయకులు

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన కార్యదర్శి దేవరాజు ను నాయకులు ఆదివారం పరామర్శించారు. దేవరాజు గుండారం కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. కాగా ఇటీవల ఆయన తండ్రి రామచంద్రం మరణించగా, గుండారం ప్రజాప్రతినిధులు పరామర్శించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ యువజన ఉపాధ్యక్షుడు బానోతు రాజు నాయక్, వాటర్ లైన్ మెన్ లకవత్ మణిరం నాయక్, ముడావత్ శ్రీనివాస్, కరోబార్ బానోతు రమేష్ , గుంటి పర్శరాములు మూడవత్ మదన్, నర్సింలు, జెట్టి నర్సింహులు, బానోతు శ్రీరామ్ గుగులోత్ గణేష్ తదితరులు ఉన్నారు.

## ఇబ్బందులు కాకుండా రోడ్డు పనులు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి-మంథని ప్రధాన రహదారిలోని సెంటనరీ కాలనీ, పన్నూరు, రత్నాపూర్ గ్రామాలకు వెళ్లే రహదారిలో, రోడ్డు కలిసే ప్రాంతంలో మిగిలిన పనులు కాంట్రాక్టర్ ప్రారంభించారు. ప్రధాన రహదారి వేసిన కాంట్రాక్టర్ గ్రామాలకు వెళ్లే రహదారిని కలపకపోవడంతో ప్రతిరోజు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డును కలిపి పనులు ప్రారంభం కావడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పనున్నాయి.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**- కేసు నమోదు**

**సూర్య, తిమ్మాపూర్**



మానకొండూర్‌లోని లింగాపూర్ నుండి అక్రమంగా ఇసుకను ఎలాంటి అనుమతి లేకుండా పోరండ్ల గ్రామానికి తీసుకెళ్తున్న ఇసుక ట్రాక్టర్ను పోరండ్ల గ్రామ శివారులో పట్టుకోవడం జరిగింది అని ఎల్ఎండి కాలనీ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఇట్టి పట్టుబడిన ట్రాక్టర్ను స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్‌కి తీసుకురావడం జరిగిందనీ... నిందితులను పిట్టల అనిల్ కుమార్ మొగిలి పాక అవినాష్‌లపై కేసు నమోదు చేయడం జరిగింది.ఎవరైనా ఇలా అక్రమంగా ఇసుకను తరలించి నట్లయితే కేసు చెయ్యడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించడం జరిగింది.

## వర్షాల కోసం రైతుల కప్పతల్లి ఆట

**సూర్య, కొత్తపల్లి**

వర్షాలు కురిసి పంటలు బాగా పండాలనే ఆశయంతో కొత్తపల్లి మండల కేంద్రంలోని రైతులు ఆదివారం వరుణ దేవుణ్ణి భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. సంప్రదాయ విశ్వాసాలను పాటిస్తూ, కప్పతల్లి ఆటను ఆడారు.బోరు బావులు ఎండిపోవడం, పొలాలు వరుసగా ఎండ వేడిమిలో ముదిరిపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వర్షాలు కురవాలన్న ఆకాంక్షతో, రైతుల ఆధ్వర్యంలో చిన్నారులు, మహిళలు కలిసి కప్పతల్లి ఆటను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.రైతుల ఆకాంక్షకు ప్రకృతి అనుకూలంగా ఉండాలని, త్వరలోనే వర్షాలు కురిసి రైతుల శ్రమ ఫలించాలన్నది అందరి ఆకాంక్ష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## రేకుర్తిలో ఘనంగా పోచమ్మ బోనాలు

**సూర్య, కొత్తపల్లి**

రేకుర్తిలో ఘనంగా పోచమ్మ బోనాల కార్యక్రమం నిర్వహించారు. బోనాల కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళ తరలివచ్చి అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలలో రాజ్యాధికార దిశగా రజక చైతన్య సదస్సులు

**సూర్య, వీణవంక**

వచ్చే స్థానిక సంస్థలలో రజక యువకులు, వివిధ రాజకీయ పార్టీలలో ఉన్న నేతలు, మహిళలు బిసిల కోటాలో సర్పంచులుగా,ఎంపిటిసిలుగా, జడ్పీటిసిలుగా, వార్డు మెంబర్లుగా, కార్పోరేటర్‌గా పోటీ చేయాలని బిసిలలో 5, 6 కులాలే రాజ్యాధికారం చెలాయిస్తున్నారని తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్ రజక పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా వారు అణగారిన కులాలకు అవకాశాలు కల్పించాలని, రాజకీయ పార్టీలలో కార్యకర్తల నుండి నాయకులుగా ఎదిగిన నేతలను ఎదిరించి టికెట్లు తీసుకోవాలని, లేదంటే బిసిలలో ఉన్న నేతలతో చర్చించి పోటీ చేయాలని, రాష్ట్రంలో అగ్రకులాల ఆధిపత్యం కొనసాగుతుందని అన్నారు. పార్టీలలో జెండాలు మోసేవారే కాకుండా ఏజెండాలో రూపొందించే స్థాయిలో నిలవాలని అన్నారు. 50 సంవత్సరాలు దాటిన రజకులకు రూ. 5000 పెన్షన్ ఇవ్వాలని, రజక వృత్తి బట్టల మూటలను తీసుకరావడానికి టివిఎస్ మోపెట్ టూవీలర్స్ బండ్లను ఇవ్వాలని రజక బంధు పేరుతో నిరుద్యోగుల జీవనానికి, తదితర వ్యాపారులకు ఆటో, కార్లు, వ్యాన్స్ కొనుగోళ్లకు 10 లక్షలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ సదస్సులో రాష్ట్ర కార్యదర్శి రాపోల శంకర్, గూడెపు సమ్మయ్య, పూసాల సంపత్, మామిడి మొండయ్య, రెడ్డిరాజుల రవి, సాగర్, కొమురయ్యలు ఉన్నారు.

## జులై 9న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

**- సిఐటియు**

**సూర్య, హుజురాబాద్**

జులై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ లో యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ కమిటి సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ హాస్పిటల్ వర్కర్స్ కాంట్రాక్ట్ టెండర్ పద్ధతిలో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నారని, వీరికి ఉద్యోగ భద్రత లేదని, శ్రమ దోపిడి గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకురాళ్లు స్వరూప, సుమలత, రాధ, తిరుమల, రాజయ్య, భ, అనిత, హేమలత, వసంత, కవిత, కళ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని సన్మానించిన మున్నూరు కాపు సంఘం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన తాడవేనా శ్రీనివాస్ ను కలవచర్ల గ్రామ మున్నూరు కాపు సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేండ్ల కొమురయ్య, సైండ్ల సత్తన్న, బుస కనకయ్య, రేండ్ల రమేష్, మంగళరావు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

## - మంత్రి శ్రీధర్ బాబు..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశం ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్ లోని ఆడిటోరియం హాల్లో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. వర్షా భావ పరిస్థితులు, క్రాప్ బుకింగ్, సాగు వివరాలు, విత్తనాలు, ఎరువుల లభ్యత, రైతు భరోసా, ఆయిల్ పామ్ సాగు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, గ్రౌండింగ్ జరిగిన ఇండ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, బడి బాట, మధ్యాహ్న భోజనం, తదితర అంశాల గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాబోయే 3.5 సంవత్సరాల వ్యవధిలో సాచురేషన్ పద్ధతిలో నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని అన్నారు. ఎమ్మెల్యేల దృష్టిలో ఉన్న నిరుపేదల జాబితాను కలెక్టర్ లకు అందిస్తే ఇందిరమ్మ కమిటీ లో ద్వారా స్క్రూటినీ చేయించి, అర్హులైన నిరుపేదలైతే పార్టీలకతీతంగా తప్పనిసరిగా మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. పెద్దపెల్లి జిల్లాలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణ పనులకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కార్యాచరణ చేపట్టిందని, అవసరమైన డిజైన్ డిపిఆర్ రూపకల్పన పనులు జరుగుతున్నాయని అన్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. బడి బాట కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని, ప్రభుత్వ పాఠశాలలో



విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు పకడ్బందీ చర్యలు జిల్లాలో చేపట్టామని అన్నారు. జిల్లాలో ఉన్న 500 పాఠశాలల్లో మౌలిక వస్తువుల కల్పన పనులు పూర్తి చేశామని, రాబోయే విద్యా సంవత్సరంలో నాణ్యతతో కూడిన విద్య ప్రతి విద్యార్థికి అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఉపాధ్యాయుల బోధన పద్ధతుల పై సైతం ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని అన్నారు. సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి లో 'వెట్టి చాకిరి' లో సులబ్ కాంట్రాక్టు కార్మికులు

## - కనీస చట్టాలు వీరికి దరిచేరవు - అతి గతి లేని కార్మికులు వీరు!

## - యాజమాన్యం కనికరించేనా!

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో సులబ్ కాంప్లెక్స్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు వెట్టిచాకిరిలో మగ్గుతున్నారు. సింగరేణి ఆరు జిల్లాలో 11 డివిజన్ లలో 219 సులబ్ కాంప్లెక్స్ లు ఉన్నాయి. అప్పట్లో కార్మికులకు నివాస స్థలాల ప్రాంతంలో మరుగుదొడ్లు లేకపోవడంతో సామూహిక మరుగుదొడ్డిగా సులబ్ కాంప్లెక్స్ లో నిర్మించారు. వీటి నిర్వహణకు గత 33 సంవత్సరాలుగా సింగరేణి డబ్బులు చెల్లిస్తుంది. ప్రతి సులబ్ కు ఒక కార్మికుడు ఉన్నాడు. వీరు చేస్తున్న పనికి తగినట్టుగా ప్రతిఫలం అందడం లేదు. రూ.25 వేలు ప్రతి కార్మికుని పేరు మీద జీతం చెల్లిస్తుండగా రూ.15 వేలు మాత్రమే చెల్లిస్తున్నారని ఐ.ఎఫ్ టి.యు రాష్ట్ర అధ్యక్షులు ఆకుల వెంకన్న ఆరోపిస్తున్నారు. ఇక 19 మంది సూపర్వైజర్ లు ఉండగా, ఆరుగురు మాత్రమే ఉన్నారు. 30 రోజులు కార్మికులు పనిచేస్తే, 26 రోజులు పేరుతో జీతం చెల్లిస్తున్నారు. ఒక్కొక్క సులబ్ కు క్లీనింగ్ మెటీరియల్ కింద రూ. 4,500 చెల్లిస్తుండగా, మెటీరియల్ నామమాత్రంగా అందిస్తున్నారు. సింగోఒణి కాంట్రాక్టు కార్మికునికి లాభం కింద 10 శాతం చెల్లిస్తే, ఇక్కడ 30 శాతం చెల్లిస్తున్నారు. శిథిలావస్థలో ఉండి పని చేయని సులబ్ కాంప్లెక్స్‌లకు సింగరేణి యాజమాన్యం డబ్బులు చెల్లిస్తుంది. ఇక ప్రావిడెంట్ ఫండ్, 8.33 శాతం బోనస్, ఆసుపత్రి సౌకర్యం, ఇన్సూరెన్స్ సౌకర్యాలు లేవు. శ్రీరాంపూర్ డివిజన్ లో 48, మందమర్రిలో 76, ఇల్లందులో 10, కొత్తగూడెంలో 16, మణుగూరులో 7 సులబ్ కాంప్లెక్స్ లు ఉన్నాయి. ఇంత పెద్ద మొత్తంలో కార్మికులకు అన్యాయం జరుగుతుందనే విషయాన్ని ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర అధ్యక్షులు ఆకుల వెంకన్న సింగరేణి యాజమాన్యం కు, కార్మిక శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో 10.5.2025 హైదరాబాద్ లో ఏ.ఎల్.సి వద్ద సమావేశం జరిగింది.



### - నేడు కొత్తగూడెంలో చర్చలు:-

సులబ్ కాంప్లెక్స్ కార్మికుల హక్కులకై సోమవారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో చర్చలు జరగనున్నాయి. సివిల్ జీఎం వెంకటేశ్వర్లు, పర్సనల్ జీఎం కవితా నాయుడు, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఆకుల వెంకన్న, సులబ్ కాంట్రాక్టర్ తో చర్చలు జరగనున్నాయి.




### అందరిలా మమ్మల్ని చూడండి

సులబ్ కాంప్లెక్స్ లో ఏళ్ల కొద్దిగా పని పనిచేస్తున్నాం, వెట్టి చాకిరి చేస్తున్నాం. మాకు అందరిలా కార్మిక చట్టాలు వర్తించేలా చూడండి. మా జీవితాలకు ఇప్పుడైనా న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాం.

### న్యాయం జరిగే వరకు పోరాడుదాం

**- ఆకుల వెంకన్న (ఐ.ఎఫ్ టీ.యూ)**



సులబ్ కాంట్రాక్టు కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగు తుంది. వెట్టి చాకిరిలో మగ్గుతు న్నారు. కనీస వేతనాలు, ఇతర కార్మిక చట్టాలు అందడం లేదు. న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం.

# వ్యవసాయ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

## - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశం కరీంనగర్ కలెక్టర్ కార్యాలయంలోని ఆడిటోరియంలో ఇన్చార్జి మంత్రి తుమ్మర నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించగా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కలెక్టర్లు అధికారులు పాల్గొని వర్షా భావ పరిస్థితులు, క్రాప్ బుకింగ్, సాగు వివరాలు, విత్తనాలు, ఎరువుల లభ్యత, రైతు భరోసా, ఆయిల్ పామ్ సాగు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, గ్రౌండింగ్ జరిగిన ఇండ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, బడి బాట, మధ్యాహ్న భోజనం, తదితర అంశాల గురించి సుదీర్ఘంగా చర్చించారు. సమీక్షా సమావేశంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ శాస్త్రవేత్తల ద్వారా వ్యవసాయ సాగు పై రైతులకు అవగాహన కల్పించాలని,పంట మార్పిడి విధానం పట్ల విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం



ఉందని అన్నారు. గత 5 సంవత్సరాల కాలంలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పత్తి పంట తగ్గిపోతుందని, వరి సాగు విపరీతంగా పెరుగుతుందని తెలిపారు. గ్రామాలలో శాస్త్రవేత్తలను పంపి రైతులను చైతన్యవంతం చేయాలని, వివిధ రకాల పంటల సాగు, భూసారం పెంచడం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు అధికారులు పాల్గొన్నారు.



# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## - జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో ఆది

**సూర్య, వేములవాడ**

రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేశాం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కరీంనగర్ కలెక్టర్ కార్యాలయంలో కరీంనగర్ ఉమ్మడి ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలతో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మొదటి ఏడాది 62 వేల కోట్ల రూపాయల రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు. ఎరువుల కొరత ఎక్కడా లేదని, ప్రతి మండలం వద్ద అవసరమైన స్టాక్ అందుబాటులో పెడ్తున్నామని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేశామని, రైతు భరోసా నిధులు కూడా రైతుల ఖాతాలలో జమ అవుతున్నాయని అన్నారు. వేములవాడ నియోజకవర్గంలోని సూరమ్మ ప్రాజెక్టు కుడి ఎడమ కాలువల నిర్మాణం భూ సేకరణ కోసం, శ్రీపాద నారాయణ పురం ప్రాజెక్టు అవసరమైన భూ సేకరణ చేసేందుకు నిధులు విడుదల చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా ల అదనపు కలెక్టర్ లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, హార్టికల్చర్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# రాజన్న సేవలో రాజస్థాన్ గవర్నర్ ఎడిసి నునావత్ ప్రవీణ్ నాయక్

**సూర్య, వేములవాడ:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని ఆదివారం రాజస్థాన్ రాష్ట్ర గవర్నర్ ఎడిసి నునావత్ ప్రవీణ్ నాయక్ ఐపీఎస్ కుటుంబ సమేతంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వారికి ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వదించి, శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. వారి వెంట వరంగల్లు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అడిషనల్ ఎస్పీ బాలకోటి ఉన్నారు.

# ద్విచక్ర వాహనం అదుపు తప్పి పిల్లర్ గుంతలో పడి వృద్ధుడు మృతి

**సూర్య గంగాధర**



గంగాధర ఘర్షకుర్తి గ్రామ సమీపంలో పెట్రోల్ బంకు వద్ద ఓ ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇంటి నిర్మాణం ఉన్న పిల్లర్ గుంతలో పడి ఓ వృద్ధుడు చెందినట్టు గంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. వివరాల ప్రకారంగా చిగురుమామిడి గ్రామానికి చెందిన చెరుకు వెంకటయ్య వయసు( 71) ఘర్షకుర్తి గ్రామంలో ఆదివారం దుర్గమ్మ పూజా నిర్వహించడానికి అని వచ్చి పూజ కార్యక్రమం పూర్తిచేసుకుని తిరిగి తన ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో ఘర్షకుర్తి పెట్రోల్ బంకు సమీపంలో రోడ్డుపై అదుపుతప్పి కొత్తగా నిర్మిస్తున్న ఇంటి పిల్లర్ గుంతలో పడి తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పాడి కౌశిక్ రెడ్డితో నీకు పోలికా?

## - నిన్ను లీడర్‌గా ఎవరైనా గుర్తిస్తున్నారా? - ఎల్కేజీ, యూకేజీ పిల్లవానిలా ఉంది నీ ప్రవర్తన
## - ప్రణవ్‌పై బిఆర్ఎస్ నేతల విస్మయం

**సూర్య, వీణవంక**



కాంగ్రెస్ నాయకునిగా చెప్పుకునే వొడితల ప్రణవ్ స్థాయిని మించిన విమర్శలు చేస్తూ.... బాఫూన్ లా వ్యవహరిస్తున్నాడని హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ నేతలు ధ్వజమెత్తారు. ఆదివారం హుజురాబాద్ మండలంలో ప్రణవ్ చేసిన విమర్శలను గులాబీ నేతలు తిప్పికొట్టారు. ప్రణవ్ గతంలో బిఆర్ఎస్ పార్టీ లోనే ఉన్నాడని గుర్తు చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీని విమర్శించి, కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావులను కలుసుకొని, వారి పని తీరును మెచ్చుకొని 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీలో చేరి నీతులు వల్లిస్తున్నాడని ఎద్దేవా చేశారు. ప్రణవ్ ను అసలు నాయకునిగా ఎవరు గుర్తించడం లేదని, ఆయన వార్డ్ మెంబర్స్ స్థాయి కూడా కాదని దుయ్య బట్టారు. ఒక వార్డ్ మెంబర్ స్థాయి కూడా లేని ప్రణవ్, గొప్ప నాయకులైన వారిపై విమర్శలు చేయడమేమిటని ప్రశ్నించారు. ఆయనను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కౌశిక్ రెడ్డి జనంలో నుండి వచ్చిన నాయకుడని, ప్రజలు మెచ్చిన నాయకుడని, ప్రజా సమస్యలపై గళం వినిపిస్తున్న నేత అని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని గడగడలాడిస్తున్న నేత అని బిఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటిలపై కౌశిక్ రెడ్డి ప్రతినిత్యం ప్రశ్నిస్తూనే ఉంటారని అన్నారు. కౌశిక్ కు పెరుగుతున్న ప్రజాధరణను జీర్ణించుకోలేక అక్రమ కేసులు పెడుతున్నారని వారు ఆరోపించారు. కేసులకు భయపడటం లేదని, ఖచ్చితంగా హుజురాబాద్ నియోజకవర్గంలో భవిష్యత్తు కౌశిక్ రెడ్డి అని వారన్నారు. ప్రణవ్ ఇప్పటికైనా స్థాయిని మరిచి విమర్శలు మానుకోవాలని, లేకుంటే రాబోయే కాలంలో ప్రజలు బుద్ధి చెప్తారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ నాయకులు మధుసూదన్ రెడ్డి, బొబ్బల శ్రీధర్ రెడ్డి, చరణ్, భార్గవ్, మర్రి క్రాంతి, బిఆర్ఎస్వి నాయకుడు రాహుల్, దాసారపు శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ ఎడ్ల రాకేష్, కార్యకర్తలు నాగరాజు, రఘువరన్, మహేష్, వినయ్, రాజశేఖర్, రాజిరెడ్డి, సురేష్, దిలీప్, శ్రీకాంత్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# టీచర్లకు పర్యవేక్షణ బాధ్యతలు తిరోగమన చర్య

## - తనిఖీ ఉత్తర్వులు రద్దు చేయాలి

**సూర్య, హుజురాబాద్**

అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న విద్యారంగానికి టీచర్లకు పర్యవేక్షణ బాధ్యత అప్పగించడం సరికాదని, ఇది తిరోగమన చర్య అని డిటిఎఫ్ రాష్ట ఆడిట్ కమిటీ కన్వీనర్ పలకల ఈశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజురాబాద్‌లో ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల పనితీరును పర్యవేక్షించడానికి ఎస్జీటీ, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించి బాధ్యతలు అప్పగించడం ఏమిటని, ఈ చర్యతో విద్యారంగం మరింత సంక్షోభానికి దారితీస్తుందని అన్నారు. విద్య రంగానికి నష్టం కలిగించే ఈ ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మొత్తం 629 మండలాలు 1,817 క్లస్టర్ల పరిధిలో ఉన్న 24,146 పాఠశాలలను తనిఖీ చేయడానికి పది సంవత్సరాలు అనుభవం ఉన్న సుమారు రెండు వేలకుపైగా ఉపాధ్యాయులకు తనిఖీ బాధ్యతలు అప్పగించాల్సి వస్తుందని అన్నారు. ప్రతి విద్యా సంవత్సరం పొడవునా వారిని తనిఖీ బాధ్యతలలో ఉంచడంవల్ల ,వారు సేవలందిస్తున్న ఆయా పాఠశాలలలో బోధన స్తంభించిపోతుందని ఫలితంగా విద్యా ప్రమాణాలు కుంటు పడతాయని అన్నారు. ఒకవైపు ప్రభుత్వం రాష్ట్రమంతా అన్ని పాఠశాలలో విద్యా ప్రమాణాలకు చర్యలు తీసుకుంటామని చెబుతూనే ఇలాంటి చర్యలకు పాల్పడడం అనాలోచితమైన చర్యగా పేర్కొన్నారు. కామన్ సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కరించి పూర్తిస్థాయి మండల విద్యాధికారులను, ఉప విద్యాశాఖ అధికారులను, జిల్లా విద్యాశాఖాధికారులను నియమించి పాఠశాలల పర్యవేక్షణ కొనసాగించాలని అన్నారు. తరగతికి ఒక గది, తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయిస్తూ విద్యా అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఇప్పటికే పాఠశాలల్లో వేలాది ఉపాధ్యాయ ఖాళీలు ఉండడంవల్ల బోధన స్తంభించిపోతున్నదని అన్నారు. వెంటనే డీఎస్సీ ప్రకటించి ఉపాధ్యాయులను నియమించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో డిటిఎఫ్ నాయకులు ఎస్ చక్రధర్, వేల్పుల రత్నం, శ్రీనివాస్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు మిత్రను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, ధర్మపురి, మెట్పల్లి సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే రైతు మిత్ర కార్య క్రమాన్ని రైతులు సద్విని యోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు తమ పంటలో సందేహాలను నివృత్తి చేసుకోవడానికి దోహ ధపడుతుందని వివరిం చారు. కావున జిల్లాలోని రైతలు తమకు దగ్గరలోని ఏడిఏ కార్యాలయాల్లో సంప్రదించి పంటల సాగులో తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు.

## రజక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆది వారం రజక సంఘం నూతన కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా గుండా రపు రవీందర్, ఉపాధ్యక్షుడి గా మరిపెల్లి రమేష్, ప్రధాన కార్యదర్శిగా సట్ట శ్రీనివాస్, కోశాధికారిగా మతులపురం మహేష్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన పదవులు చేపట్టిన వారికి సంఘ సభ్యులు, నాయకులు పుష్పగు చ్ఛాలతో అభినందనలు తెలిపారు. సంఘ అభివృద్ధి, సామాజిక సంక్షేమం దిశగా కలిసికట్టుగా పని చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘ నాయకులు, సీనియర్ సభ్యులు, యువ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్పపెల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం

**సూర్య సారంగపూర్**

సారంగాపూర్ మండలంలోని అర్పపల్లి గ్రామంలో ఆదివారం జగిత్యాల పట్టణానికి చెందిన వాణి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ భూక్య గోపాల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.డాక్టర్ ప్రణయ రెడ్డి,జనరల్ మెడిసిన్, డాక్టర్ స్వాతి గైనకాలజిస్ట్ ఆధ్వర్యంలో సుమారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.అవసరం ఉన్న వారికి మందులు అందించారు.కొందరిని మెరుగైన చికిత్సకు ఆసుపత్రిలో చూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వాణి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడుగా శ్రీనివాస్ రెడ్డి

**సూర్య - కధలాపూర్**

లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడుగా భూషణ్ రావు పేట గ్రామానికి చెందిన గడ్డం శ్రీనివాస్ రెడ్డిని ఆదివారం ఎన్నుకున్నట్లు సెకండ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గుంటుక చంద్ర ప్రకాష్ తెలిపారు. మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టెన్త్ ఇన్స్టలేషన్ కార్యక్రమంలో నూతన కార్యవర్గంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా జవిడి ప్రతప రెడ్డి, కోశాధికారిగా పిడుగు ప్రసాద్ రెడ్డిలతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా పిడిజి రివిజినల్ అడ్వైజర్ లయన్ ఆనంతుల శివ ప్రసాద్,రివిజన్ ఛైర్ పర్సన్ గంట్ర అజయేంద్ర రావు, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు పిడుగు సంజీవ రెడ్డి, కొమ్ముల కిషన్ రెడ్డి, సతీష్ గౌడ్, రిక్కల సంజీవ రెడ్డి, ఎల్లాల ప్రతాప రెడ్డి,నాగం భూమయ్య, సంతోష్ రెడ్డి, పూంద్ర జనార్దన్ రెడ్డి, ముస్కు శ్రీనివాస్ రెడ్డి, ఆడేపు మధు, అల్లాడి ప్రవీణ్, ఉష కిరణ్ తదితరులు ఉన్నారు.

## మృత్తుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

**సూర్య మల్యాల**



మల్యాల మండలంలోని పోతారం గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి కొండపలుకల రామ్మోహన్ రావు చిన్నాన్న కొండపలకల దామోదర్ రావు ఆదివారం మరణించగా విషయం తెలుసుకున్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మృత్తుడి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్థీవ దేహానికి నివాళులుర్పించారు. ఆయన వెంట మాజీ జడ్పిటిసి రామ్మోహన్రావు, ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, ఎడిపల్లి అశోక్, కోటేశ్వరరావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు

## మత్తుపదార్థాల వలన కలుగు ఆనర్ధాలపై అవగాహన

**సూర్య చందుర్తి.**

చందుర్తి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చందుర్తి మండలం మల్యాల గ్రామం లో ఆదివారం రోజున మత్తు పదార్థల వలన కలుగుఅనర్థలపై అవగాహనా కార్యక్రమం జరిగింది.ఈసందర్భంగా చందుర్తి ఎస్సై రమేష్ మాట్లాడుతూ. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో ద్వారా జిల్లా వ్యాప్తంగా విద్యార్థిని విద్యార్థులకు, ప్రజలకు మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాలపై మల్యాల గ్రామం లో అవగాహన కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా మత్తుపదార్థాల వలన కలుగు ఆనర్ధాలపై అవగాహన కల్పించమని అయన తెలిపారు.ఈకార్యక్రమంలో గ్రామంలోని విద్యార్థులు, యువకులు, ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు

**సూర్య,రాయికల్**



జగిత్యాల విరూపాక్షి గార్డెన్లో జిల్లా స్థాయిలో నిర్వహించిన కిక్ బాక్సింగ్ పోటీలలో రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో పాయింట్ ఫైట్ విభాగంలో జి. మనోజ్,బి.రిత్విక్ గోల్డ్ మెడల్ సాధించారు.అలాగే ఆర్.అక్షయ్ సిల్వర్ మెడల్ సాధించాడు. క్రియేటివ్ ఫామ్ విభాగంలో రిత్విక్ గోల్డ్ మెడల్ సాధించగా,హార్డ్ స్టైల్ విపన్ విభాగంలో మనోజ్ గోల్డ్ మెడల్ సాధించాడు.ఈ విద్యార్థులకు జగిత్యాల టౌన్ సీఐ కరుణాకర్ చేతులమీదుగా మెమోంటో,ప్రశంసా పత్రం అందజేశారు.ఈ విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ జె.తిరుపతి రావు,ప్రిన్సిపల్ జే వేణుగోపాలరావు,కరాటే మాస్టర్ సంతోష్ అభినందించారు.

## సింగరేణిలో ఫారెస్ట్, సర్వే అధికారుల బదిలీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పలువురు ఫారెస్ట్ అధికా రులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. డిజిఎం ఏ.బి.హరినారాయణ ను కొత్తగూడెం నుండి శ్రీరాంపూర్‌కు, మేనేజర్ ఆర్.వి.రమణ రెడ్డిని మందమర్రి నుండి కొత్త గూడెంకి, సీనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ డా.బోడెం పూడి కళ్యాణ్‌ను ఆర్జీ-3 నుంచి మణుగూరుకి, ఆర్.వి.ఆర్.నవీన్ కుమార్‌ను ఆర్జీ-2 నుంచి మందమర్రికి, జెఎఫ్ఓ కె.మేఘనను శ్రీరాంపూర్ నుంచి ఆర్జీ-3కి, కె.సుష్మ లక్ష్మిని కార్పొరేట్ నుంచి బెల్లంపల్లికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదే విధంగా సూపరిండెంట్ సర్వే ఆఫీసర్ డి.వెంకటేశ్వర్లు ను కొత్తగూడెం సర్వేకు, మారుతి నారాయణను అడ్రియాల గని నుంచి జీడీకే-11వ గని, యశోద హనుమండ్లను జీడీకే-11వ గని నుంచి అడ్రియాల గనికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.